ఎస్పీ కార్యాలయంలో మహిళా దినోత్సవం

నల్లగొండ : పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆయన సతీమణి మహిళా పోలీస్ అధికారులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన పోలీసు శాఖలో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ సబిత, మహిళా ఎస్‌ఐలు మమత, శ్రావణి, వి జయబాయి, మహిళా సిబ్బంది పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఎస్పీ దంపతులు, మహిళా సిబ్బంది

డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో..

నల్లగొండ టౌన్ : పట్టణంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో మహిళా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన ఉద్యోగులకు అధికారులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్లు కృష్ణకుమారి, అరుంధతి, పద్మ, గీతావాణి, ఉద్యోగులు లూర్దుమేరి, అనసూయ, భారతి, సువర్ణ, సుజాత, నరసమ్మ, హెల్త్ అసిస్టెంట్లు, ఆశాలు పాల్గొన్నారు.


బహుమతులు అందజేస్తున్న తోటి ఉద్యోగులు

మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

నకిరేకల్ : మహిళలు అన్ని రంగాలలో రాణించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్‌గౌడ్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారిత, ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు ఆమె బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బెల్లి యాదయ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.హరిత, వైస్‌ప్రిన్సిపాల్ నాగు, అధ్యాపకులు పాల్గొన్నారు.


బహుమతులు అందజేస్తున్న చైర్‌పర్సన్ రజిత

క్లుప్తంగా

మాధవికి ఎక్స్‌లెన్స్ అవార్డు


హెచ్‌ఎం మాధవికి అవార్డు అందజేస్తున్న సిని హీరో సుమన్, హీరోయిన్ దివ్యవాణి

చిట్యాల : పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా పనిచేస్తున్న గోగికార్ మాధవి పాన్ ఇండియా సోషియా కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా విద్యారంగం విభాగంలో 'నేషనల్ ఇన్‌స్పైరింగ్ ఎక్స్‌లెన్స్ ఇన్ ఎడ్యుకేషన్' అవార్డుకు ఎంపికయ్యారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బిర్లా ప్లానిటోరియంలో జరిగిన కార్యక్రమంలో మాధవికి సినీహీరో సుమన్, హీరోయిన్ దివ్యవాణి, కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలచారి, ఇండో కెనడియన్ యూత్ కౌన్సిల్ చైర్మన్ శేషసాయి అవార్డును అందజేశారు.

లోఓల్టేజీ నివారణకు చర్యలు తీసుకోవాలని వినతి


ట్రాన్స్‌కో ఎస్‌ఈకి వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు


నల్లగొండ టూటౌన్: లోఓల్టేజీ, ఓవర్ లోడ్ సమస్య కారణంగా ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్లు కాలిపోయి రైతుల పంట పొలాలు ఎండుతున్నాయని, లోఓల్టేజీ నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు శుక్రవారం ట్రాన్స్‌కో ఎస్‌ఈకి వినతి పత్రం అందజేశారు. విద్యుత్ కోతలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని, గ్రామానికి ఒక హెల్పర్‌ను నియమించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి, జి. వెంకట్‌రెడ్డి, దాసోజు యాదగిరాచారి, జగ్జీవన్‌రామ్ తదితరులున్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత


మేఘనకు బాండ్ పత్రాలు అందజేస్తున్న ప్రభాకర్ స్నేహితులు

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణానికి చెందిన నర్సింగ్ ప్రభాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బాధితుడి కుటుంబానికి ఆర్థికంగా సహకారం అందించాలని అతడితో పాటు 2004–2006లో నల్లగొండలోని డైట్ కాలేజీలో టీచర్ ట్రైనింగ్ కోరు చేసిన స్నేహితులు ప్రభాకర్ కూతురు మేఘన పేరు మీద రూ.1,26,611 ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. శుక్రవారం ఆ డిపాజిట్ బాండ్‌ను ప్రభాకర్ కుమార్తె మేఘనకు అతడి స్నేహితులు సురిగి సైదులు, శ్రీనివాస్ నాయుడు, వజ్జ వెంకన్న, అర్వ అశోక్, రవి అందజేశారు.

పోరాటాలకు సిద్ధం కావాలి


మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షురాలు అనసూయ

నకిరేకల్ : సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం కోసం మహిళలు పోరాటాలకు సిద్ధం కావాలని పీఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు జి.అనసూయ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో ప్రగతి శీల మహిళా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మహిళా దినోత్సవ సభ నిర్వహించారు. ఈ సభలో ఆమె పాల్గొని మాట్లాడారు. సభలో హంస ఫౌండేషన్ చైర్‌పర్సన్ చెరుకు లక్ష్మి, న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు డేవిడ్‌కుమార్, సులోచన, పజ్జూరు ఉపేంద్ర, అంబటి చిరంజీవి, సిలివేరు సునీత, కప్పల ఉపేంద్ర, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

రేపు కంటి వైద్యశిబిరం

నాంపల్లి : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. శిబిరానికి వచ్చే వారి కోసం ఉచిత వాహన సౌకర్యం కూడా కల్పించనున్నట్లు తెలిపారు.

పచ్చళ్ల తయారీలో 'విజయ'ం

- స్వయం ఉపాధి పొందుతున్న బోయవాడకు చెందిన పల్లాటి విజయ
- హైటెక్ సిటీ ఎగ్జిబిషన్‌లో స్టాల్‌ను సందర్శించి ప్రశంసించిన గవర్నర్


పచ్చళ్లు తయారు చేస్తున్న పల్లాటి విజయ


హైటెక్ సిటీలోని ఎగ్జిబిషన్‌లో విజయ ఏర్పాటు చేసిన స్టాల్‌ను పరిశీలిస్తున్న గవర్నర్, ఐటీ మంత్రి

నల్లగొండ టూటౌన్ : ఆమె చేసిన పచ్చడి ఒక్కసారి తింటే చాలు నోరూరించుకుంటూ మళ్లీమళ్లీ తినాలనిపిస్తుంది. ఆమె చేసిన మాంసాహార పచ్చళ్లు, కూరలు తిన్నారంటే ఎక్కడ ఉన్నా సరే.. మరోసారి వెతుక్కుంటూ రావాల్సిందే. మాంసాహార పచ్చళ్లతో నల్లగొండ పట్టణంలోని బోయవాడకు చెందిన పల్లాటి విజయ ఫేమస్ అయ్యారు. తనకున్న అనుభవంతో మూడేళ్లుగా విజయ కుక్కింగ్ పేరుతో బోయవాడలో దుకాణం నిర్వహిస్తూ స్వయం ఉపాధి పొందుతున్నారు. విజయ వద్ద మటన్, చికెన్, వివిధ రకాల చేప పచ్చళ్లు పెట్టించుకుని చాలామంది విదేశాల్లో ఉన్న తమ పిల్లలకు పంపుతుంటారు. జిల్లా కేంద్రంతోపాటు చుట్టుపక్కల మండలాలకు చెందినవారు సైతం విజయ వద్దకు వచ్చి పచ్చళ్లు పెట్టించుకుంటున్నారు. నల్లగొండలో పనిచేసి బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్లిన ఉన్నతాధికారులు, పోలీస్ ఆఫీసర్లు సైతం ఇక్కడి నుంచే పచ్చళ్లు తీసుకుపోతుండడం విశేషం. విజయ పెట్టే పచ్చళ్లు ఒక సంవత్సరం పాటు నిల్వ ఉంటుండడంతో ఫేమస్ అయ్యారు.

వీ హబ్ వద్ద ప్రత్యేక శిక్షణ..

పొదుపు సంఘాల మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలని ప్రభుత్వం అప్పుడప్పుడు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తుంటుంది. ఈ క్రమంలో వీ హబ్ ఆధ్వర్యంలో ఇచ్చే ప్రత్యేక శిక్షణకు విజయను ఎంపిక చేశారు. ఆరు నెలలపాటు నిర్వహించిన శిక్షణ ఇటీవల పూర్తి చేసుకుంది. శిక్షణలో ప్రావీణ్యం సాధించడంతో వీ హబ్ వారు ల్యాబ్ సర్టిఫికెట్‌తోపాటు యూట్యూబ్ ఛానెల్, వెబ్‌సైట్ లోగో రూపొందించి ఇవ్వాలని నిర్ణయించారు. వీ హబ్ వారు ల్యాబ్ సర్టిఫికెట్ ఇవ్వగానే విజయ నేరుగా విదేశాలకు పచ్చళ్లు సరఫరా చేసుకునే వెసులుబాటు లభిస్తుంది. కాగా ఇటీవల హైటెక్ సిటీలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌లో విజయ పెట్టిన స్టాల్‌కు అపూర్వ స్పందన లభించింది. విజయ స్టాల్స్‌ను గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సందర్శించి శభాష్ అని కితాబిచ్చారు.

మహిళలకు భద్రత కల్పించాలి

- జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి దీప్తి


నల్లగొండ : జెడ్పీ కార్యాలయంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి బి.దీప్తి

నల్లగొండ : మహిళలకు హక్కులతో పాటు సమానత్వం, పనిచేసే చోట భద్రత కల్పించాలని జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి బి.దీప్తి అన్నారు. శుక్రవారం జెడ్పీ కార్యాలయంలో జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళలు ఒక పక్క కుటుంబాన్ని చూసుకుంటూ మరో పక్క ఉద్యోగాలు నిర్వహించడం ఎంతో గర్వకారణమన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, చండూర్ ఆర్డీఓ శ్రీదేవి, గెజిటెడ్ అధికారుల సంఘం మహిళా అధ్యక్షురాలు చరిత, మార్కెటింగ్ ఏడీ ఛాయాదేవి, గ్రౌండ్‌వాటర్ ఏడీ రేవతి, మహిళా సంక్షేమ అధికారి కృష్ణవేణి, జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్, ప్రధాన కార్యర్శి బాలరాజు రెడ్డి, కోశాధికారి సందీప్‌రెడ్డి, జిల్లా పరిషత్ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ సంఘం జిల్లా అధ్యక్షుడు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

టీఎన్‌జీఓ భవన్‌లో..

నల్లగొండ టౌన్ : మహిళలు నేడు మగవారికి ధీటుగా అన్ని రంగాలలో రాణించాలని పలువురు మహిళా అధికారులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని టీఎన్‌జీఓ భవన్‌లో నిర్వహించిన మహిళా దినోత్సవంలో వారు పాల్గొని మాట్లాడారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన మహిళా ఉద్యోగులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటా, పాట, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో మహిళా అధికారులు చరిత, కృష్ణవేణి, డాక్టర్ వాణి, రేవతి, లావణ్య, డాక్టర్ ఆరుంధతి, కృష్ణకుమారి, పద్మ, గీతావాణి, రాజేశ్వరి, నాగమణిరెడ్డి, పాపకంటి కమల, సుమలత, టీఎస్‌జీఏ జిల్లా అధ్యక్షుడు నాగిళ్ల మురళి, కార్యదర్శి జే.శేఖర్‌రెడ్డి, భాస్కర్, జయరావు, శ్రీనివాస్, డీవి రాజు, నర్సింహచారి, సైదులు, రమ్యసుధ, లక్ష్మి పాల్గొన్నారు.

ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రంలో..

నల్లగొండ టౌన్ : మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని సఖీ కేంద్రం కోఆర్డినేటర్ సునీత, మాజీ కౌన్సిలర్ నాగమణి అన్నారు. శుక్రవారం మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి పి.నర్సిరెడ్డి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మండల కేంద్రంలోని సీహెచ్‌సీ ఆసుపత్రిలో శుక్రవారం మహిళా దినోత్సవాన్ని మండల వైద్యాధికారిణి శాలిని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆమెను ఆసుపత్రి సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఓ అమృతమ్మ, ఫార్మసిస్ట్ బాలమని, ఏఎన్‌ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

తిప్పర్తి : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని రాజుపేట ఉన్నత పాఠశాల మహిళా ఉపాధ్యాయులను పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు నామిరెడ్డి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం సుశీల, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, తిరుమల్‌రెడ్డి, అజార్, బ్రహ్మణాచారి, జయమ్మ, పద్మ, ఝాన్సీ, అనిత, అయోషా, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ముష్టిపల్లి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్‌రావు అన్నారు. మండలంలోని ముష్టిపల్లి ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రమాదేవి, రాజేశ్వరీ, ఝాన్సీ, మహిత, సుధాకర్‌రెడ్డి ఉన్నారు.

ఎల్‌ఐసీ కార్యాలయంలో..

రామగిరి(నల్లగొండ) : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నల్లగొండలోని ఎల్‌ఐసీ ఆఫీస్‌లో మహిళా ఉద్యోగస్తులకు శుక్రవారం సన్మానం చేశారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ జయప్రకాష్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ శ్రీను నాయక్, ఐసీయూ సెక్రటరీ జి.నవీన్‌దాస్, అండ్ ఐసీయూ ప్రెసిడెంట్ కొప్పు వెంకన్న, వి.కృష్ణయ్య, స్టాఫ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.


నల్లగొండ టౌన్ : టీఎన్‌జీఓ భవన్‌లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న అధికారులు


మర్రిగూడ : ప్రభుత్వ ఆసుపత్రిలో కేక్ కట్ చేస్తున్న వైద్యులు, సిబ్బంది, ఆశాకార్యకర్తలు

సాగునీరు అందించడమే కోమటిరెడ్డి బ్రదర్స్ లక్ష్యం

- డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి


ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న కుంభం శ్రీనివాస్‌రెడ్డి

మునుగోడు : ఎలాంటి సాగునీటి వనరులు లేని మునుగోడు ప్రాంతానికి సాగు నీరు అందించడమే లక్ష్యంగా కోమటిరెడ్డి బ్రదర్స్ పనిచేస్తున్నారని డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మునుగోడు మండలంలోని పులిపులుపుల గ్రామ చెరువుకు బి వెల్లంల ఉదయ సముద్రం నుంచి సొంత డబ్బులతో కాల్వ తవ్వించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, సహకరించిన మంత్రి వెంకటరెడ్డి ఫ్లెక్సీలకు శుక్రవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కుంభం మాట్లాడుతూ రైతుల కోరిక మేరకు కేవలం వారం రోజుల్లో కాల్వ తవ్వించి పులిపులుపుల చెరువులోకి నీరు మళ్లించిన గొప్ప నాయకుడు రాజగోపాల్‌రెడ్డి అని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, మాజీ సర్పంచ్‌లు మాదగోని రాజేష్‌గౌడ్, కొట్ల నర్సింహారెడ్డి, గోపగోని పాపయ్య, బొమ్మగోని భిక్షం, సీపీఐ నాయకుడు బొల్గూరి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫస్టియర్ పరీక్షకు 13,827 మంది హాజరు

నల్లగొండ : ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఇంగ్లిష్ పరీక్ష జిల్లావ్యాప్తంగా శుక్రవారం ప్రశాంతంగా జరిగింది. మొత్తం 14,403 మంది విద్యార్థులకు గాను 13,827 మంది హాజరయ్యారు. కాగా 576 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.

రెమ్యునరేషన్ చెల్లించాలని వినతి

నల్లగొండ : జిల్లాలో 2024 ఏప్రిల్ నెలలో ఎస్‌ఎస్‌సీ స్పాట్ వాల్యుయేషన్‌లో ఏఈ, సీఈ, స్పెషల్ అసిస్టెంట్, ఇతర విధులు నిర్వర్తించిన ఉపాధ్యాయులకు ఏడాది గడుస్తున్నా నేటికీ రెమ్యునరేషన్, టీఏ, డీఏలు చెల్లించలేదని, వెంటనే చెల్లించాలని టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ సభ్యులు కోరారు. ఈ మేరకు పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ యూసుఫ్ షరీఫ్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. వారిలో సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నిమ్మనగోటి జనార్దన్, తరాల పరమేశ్‌యాదవ్, నాయకులు కృష్ణ, రాములు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

మర్రిగూడ : ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొనడంతో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన శుక్రవారం మండల పరిధిలోని సరంపేట గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన లపంగి తరుణ్ తన సోదరుడి వివాహానికి హాజరై శుక్రవారం గ్రామం నుంచి సూర్యాపేటకు వెళ్తుండగా సరంపేట గ్రామ సమీపంలోకి రాగానే వెనుక నుంచి కారు వేగంగా ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో గాయపడ్డాడు.

స్ఫూర్తివంతమైన మహిళ అహల్యాబాయి


అహల్యాబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

రామగిరి(నల్లగొండ): అహల్యాబాయి హోల్కర్ స్ఫూర్తివంతమైన మహిళ అని ఎన్జీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ అన్నారు. ఎన్జీ కళాశాల సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో అహల్యాబాయి హోల్కర్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అహల్యాబాయి హోల్కర్ 18వ శతాబ్దంలో మూడు దశాబ్దాలు ఇండోర్‌ను పాలించిందన్నారు. కాశీ, ద్వారక, మధుర, ఉజ్జయిని, రామేశ్వరం, అయోధ్య, హరిద్వార్ లాంటి ఎన్నో ఆలయాలను పునరుద్ధరించిందని అన్నారు. కార్యక్రమంలో సాంస్కృతిక శాఖ కార్యదర్శి డాక్టర్ వెల్దండి శ్రీధర్, భౌతిక శాస్త్ర అధ్యాపకులు శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, తెలుగు అధ్యాపకులు డాక్టర్ వాస భూపాల్, డాక్టర్ సైదులు, ఎస్.ప్రభాకర్, గోవర్ధనగిరి, లింగస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న తుమ్మల వీరారెడ్డి

నకిరేకల్ : స్థానిక సమస్యలపై ప్రజా ఉద్యమాలు చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించి పార్టీ మండలం జనరల్‌బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి విఫలమైందన్నారు. పట్టణాల్లో, గ్రామాల్లో అనేక సమస్యలు ఉన్నాయన్నారు. ఈ సమస్యలపై పార్టీ శ్రేణులు గడపగడపకు తిరుగుతూ అధ్యయనం చేయాలన్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు వంటిపాక వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, నాయకులు ఎరుకల అంజయ్య, వంటిపాక కృష్ణ, గురుజ స్వరూప, అక్కెనపల్లి సైదులు, సాకుంట్ల నర్సింహ, జిల్లా ఉపేందర్, లగిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఆందోళన



తిప్పర్తి : నిరసన వ్యక్తం చేస్తున్న ఆశావర్కర్‌లు

మర్రిగూడ : జగిత్యాలలో ఆశావర్కర్‌పై అత్యాచారానికి పాల్పడిన నిందితుడిపై ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి చట్టం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఆశావర్కర్ల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు మట్టం భాగ్యమ్మ, వసంత డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద మండల సీఐటీయూ యూనియన్ ఆధ్వర్యంలో ఆశావర్కర్లు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడారు. కార్యక్రమంలో పానుగోటి సునీత, ఏర్పుల పద్మ, పగడాల బాలమణి, రోజా, కౌసల్య, అనిత పాల్గొన్నారు.

తిప్పర్తి : జగిత్యాలలో ఆశావర్కర్‌పై అత్యాచారానికి పాల్పడిన నిందితుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి బాధితురాలికి న్యాయం చేయాలని సీఐటీయూ నాయకుడు గణేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆశావర్కర్‌లతో కలిసి శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆశావర్కర్లకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని, వారి కోసం ప్రత్యేక చట్టం తేవాలన్నారు. కార్యక్రమంలో ఆశా వర్కర్‌లు పార్వతమ్మ, పూలమ్మ, నిర్మలమ్మ, భిక్షమమ్మ, వసంత, మల్లేశ్వరీ, రేణుక పాల్గొన్నారు.

నాంపల్లి : జగిత్యాలలో ఆశావర్కర్‌పై అత్యాచారానికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు రమావత్ కవిత డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. కార్యక్రమంలో కోరే లలిత, చిర్ర మమత, ఏదుళ్ల కవిత, సునీత, రజిత, రేణుక, లక్ష్మమ్మ, అండాలు ఉన్నారు.

నీటి సమస్య తలెత్తకుండా చూడాలి

కట్టంగూర్ : మండలంలో సాగు, తాగునీటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి వి.కోటేశ్వర్‌రావు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో వివిధ శాఖల అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, పంచాయితీ కార్యదర్శులతో సాగు, తాగునీటి సమస్యలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు. ఇరిగేషన్, మిషన్ భగీరథ శాఖ అధికారులు పలు సూచనలు చేశారు. మరమ్మతులు ఉన్న బోర్లను వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, ఎంపీఓ చింతమల్ల చలపతి, పలుశాఖల ఏఈలు అశోక్, నవీన్, రాజశేఖర్‌రెడ్డి, హుస్సేన్, కార్యదర్శులు ఉన్నారు.

మహిళా వందనం..

సమాజంలో మహిళలు మగవారితో సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్నారు. కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడంలో ముందుంటున్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో వివిధ వృత్తుల్లో పనిచేస్తున్న మహిళల జీవన చిత్రాలు.

- సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ నల్లగొండ







సంక్షిప్త సమాచారం

ఇంటర్నల్ కమిటీ చైర్‌పర్సన్‌గా వసంత

నల్లగొండ టూటౌన్ : మహాత్మాగాంధీ యూనివర్సిటీలో మహిళలు, విద్యార్థినుల లైంగిక వేధింపుల సంఘటనల విచారణ, రక్షణ కొరకు అంతర్గత కమిటీని ఏర్పాటు చేస్తూ యూనివర్సిటీ రిజిస్ట్రార్ అల్వాల రవి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇంటర్నల్ చైర్‌పర్సన్‌గా ప్రొఫెసర్ వసంత, కమిటీ సభ్యులుగా ప్రొఫెసర్లు అంజిరెడ్డి, రేఖ, సరిత, విజయలక్ష్మి, మహిళా పోలీస్‌స్టేషన్ సీఐ సభ్యులుగా ఉండే ఈ కమిటీ రెండేళ్ల పాటు కొనసాగనుంది.

నిజాయితీ చాటుకున్న పోస్టల్ సిబ్బంది

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణంలోని శివాజీనగర్‌లో ఎస్ఎస్ స్కూల్ సమీపంలోని రామగిరి పోస్టాఫీస్ వద్ద కొరియర్ బాయ్‌గా పనిచేస్తున్న అబ్దుల్ వహీద్ సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. పెన్షన్ కోసం పోస్టాఫీస్‌కు వచ్చిన మహిళ సెల్‌ఫోన్ గుర్తించి పోస్టాఫీస్ సిబ్బందికి తెలిపింది. దీంతో సిబ్బంది నరేష్, రాము బాధితుడు వహీద్‌కు అందజేశారు.

బస్సు సర్వీసును పునరుద్ధరించాలని వినతి

రామగిరి(నల్లగొండ) : సంస్థాన్‌నారాయణపురం మండలంలోని గుజ్జ గ్రామానికి నార్కట్‌పల్లి ఆర్టీసీ డిపో బస్సును పునరుద్ధరించడంతో పాటు ప్రస్తుతం నల్లగొండ డిపో నుంచి వస్తున్న బస్సును గ్రామం లోపలికి వెళ్లి వచ్చేలా చూడాలని కోరుతూ ఆ గ్రామస్తులు, సీపీఎం నాయకులు నల్లగొండ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కె.జానిరెడ్డికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు నారీ ఐలయ్య, గుజ్జ గ్రామానికి చెందిన సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండ శ్రీశైలం, యాదిరెడ్డి, గుజ్జ మాజీ సర్పంచ్ నరసింహ, ఉపసర్పంచ్ గోపిక, మంగమ్మ తదితరులు ఉన్నారు.

నీటిని వృథా చేయొద్దు

మర్రిగూడ : వేసవికాలంలో ప్రజలు నీటిని వృథా చేయకుండా ప్రతి నీటి చుక్కనూ పొదుపుగా వాడుకోవాలని క్వాలిటీ కంట్రోల్ ఏఈఈ పి.నాగార్జున అన్నారు. మండలంలోని దామెరబీమనపల్లి గ్రామంలో శుక్రవారం నీటి సరఫరాను ఆయన పర్యవేక్షించి పలు రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈఈ వెంకట్, పంచాయతీ కార్యదర్శి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా ప్యాడ్లు, పెన్నుల పంపిణీ

నకిరేకల్ : మండలంలోని కడపర్తి, మంగళపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదోతరగతి విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్షా ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్స్ ఆ క్లబ్ అధ్యక్షుడు బిచేనేపల్లి ప్రకాష్‌రావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దాత గుడిపూడి వెంకటేశ్వరరావు, క్లబ్ ప్రతినిధులు సూర్యచంద్రరావు, రఘునమ్మ పాల్గొన్నారు.

వేతనాలు అందించాలని వినతి

రామగిరి(నల్లగొండ) : రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా వేతనాలు చెల్లించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా వ్యాపంగా పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం వినతిపత్రం అందజేశారు.